


# కౌలుదారు

శ్రీ రావెళ్ల హనుమంతరావ

పొలం గట్టుమీద నిలబడి ఒక్కసారి చేనంతా కలయజూచాడు సూరయ్య నల్లమూసకు తిరిగి నిగనిగ లాడుతూన్న వరిపైరు పిల్లగాలులకు వూగిసలాడుతూ కన్నుల కానందాన్ని గల్గించుతోంది చుట్టుప్రక్కలనున్న పొలాలన్నిటికంటె అందులో రెట్టింపు పైరుంది

అలా వుండటానికి తగిన కారణం లేకపోలేదు సూరయ్య చూపులకు అమాయకుడులా కనిపించినా వ్యవసాయం పనులు చేయటంలోమాత్రం చాలా గొప్పవాడు నేర్పరితనం గలవాడు. గూడాను ఎండా కాలం - వానాకాలం శీతాకాలం అన్ని కాలాల్లోనూ ఏయే కాలంలో ఏయే పనులు ఎలా చేయాలో ఆలోచించి చక్కగా పని జేసే, సూరయ్య తెలివితేటలను జూసి రైతులోకం ఆశ్చర్యపడుతూండేది ఆ గ్రామంలోనే గాక చుట్టుప్రక్కల గ్రామాల్లోగూడా కష్టపడి పనిజేసే రైతులగురించి చెప్పవలసివచ్చినపుడు ముందు సూరయ్యను చెప్పనతరువాతనే మరొకర్ని చెప్పేవాళ్లు

దుక్కులు దున్నటం నాట్లువేయటం కోతలు కోయటం కుప్పలు వేయటం - నూర్పటం - ధాన్యాన్ని ఇంటికి పట్టుకెళ్ళటం ఇటువంటి పనులున్నప్పుడే గాక మిగతా సమయాల్లోగూడా ఎప్పుడూ పొలంలోనే వుండి ఏదో ఒక పని చేస్తూండేవాడు చేలోనున్న మెరకా - పల్లాలు సరిజేయడం గట్లు బాగుచేయడం కలుపు తీయడం ఎప్పుడు ఏ పని అవుసరమో ఆ పని చేస్తూ పొలంలోనే వుండేవాడు

ఇంటికెళ్లి గబగబా నాలుమెతుకులు నోట్లో వేసుకొని వెంటనే పొలం వెళ్లటం అతని కొకసరదా కొంచెం కనుమరగైన తల్లికోసం పసిపిల్ల ఏ విధంగా ఆరాటపడుతుందో, సూరయ్య పొలంకొరకు అదే విధంగా ఆరాటపడేవాడు తల్లి ఒడిలో కూర్చొని ఆడుకునే పసిపాప ఎలాంటి ఆనందాన్ని అనుభవించుతుందో, చేలో నిలబడి పనిజేసే సూరయ్యగూడా అలాంటి అవ్యక్త ఆనందాన్నే అనుభవించుతూ వుండేవాడు

చుట్టుప్రక్కలనున్న పొలాలన్నిటికంటే తనుజేసే పొలంలోని పైరు రెట్టింపు బాగా వుండడాన్ని జూసి సూరయ్య ముసిముసి నవ్వులు నవ్వుకున్నాడు "చేసుకున్న వారికి - చేసుకున్నంత మహాదేవా" సామెత తను గుర్తుకుతెచ్చుకొని పెదలు ఏ సామెత చెప్పినా, ఏ నీతివాక్యం పల్కినా అందుకు తగిన కారణం - ఆలోచన లేకపోదని నిశ్చయించుకున్నాడు కష్టే - ఫలి ఇది పరమ సత్యమనుకున్నాడు

గతసంవత్సరం కంటే యీ సంవత్సరం పంట బాగా పండుతుందని, కాలం సరిగా వుంటే రెండో పైరుగూడా బాగానే పండవచ్చునని అతననుకున్నాడు చేలో పెరుగుతూన్న కలుపుమొక్కల్ని జూసి ముదిరిపోయేవరకు చూస్తూ కూర్చుండక కేపటినుండే నెమ్మదిగా లాగివేయటం మంచిదని నిర్ధారణ జేసుకున్నాడు

(42 వ పేజీ చూడండి)

# కౌలుదారు

(15-వ పేజీ తరువాయి)

## 2

సూరయ్యకున్న సొంత పొలం చాలా తక్కువ. తండ్రి చనిపోయేనాటికి రెండెకరాలు పొలంవుంటే, తరువాత కష్టపడి పని చేసి, కొంత ధనాన్ని నిల్వచేసి, దానికి అత్త వారిచ్చినకట్నము తాలూకు ధనాన్ని కలిపి మరొక రెండెకరాలు కొని మొత్తం నాలుగెకరాల రైతు వనిపించుకున్నాడు.

ఎప్పుడూ పనిచేయాలనే స్వభావం గల మనిషి గావడంచేతనూ, తనకున్న నాలుగెకరాల భూమి సేద్యంచేయడానికి జత ఎద్దులు - బండీ అవసరమనే ఉద్దేశ్యం వల్లనూ, ఎవ్వరిదగ్గరనైనా ఆరు - ఏడు ఎకరాలు పొలం కవులుకు తీసుకుని కష్టపడి పనిచేస్తే గడ్డీ - పైరూ అయినా మిగలక పోతుందా అనే ఉద్దేశంతోనూ సూరయ్య తన పొలానికి జతగా మరికొంత పొలం కౌలుకుదీసుకొని సేద్యం చేస్తున్నాడు.

సూరయ్యకు పొలం కౌలుకివ్వడానికి చాలామంది ముందుకొచ్చేవాళ్లు. ఒక బస్తా కౌలు ధాన్యం తక్కువైనా అయిదారు సంవత్సరాలపాటు సూరయ్య తనపొలం చేస్తే బాగుంటుందనుకునే వాళ్లు స్వంతంగా వ్యవసాయం చేయలేని రకమంతా ——

కౌలుకు తీసుకున్న భూమే అయినా, అది తన క్రిందనున్నంతకాలం చక్కగా మరమ్మతులు జేసి స్వంతపొలంలాగా బాగు చేసేవాడు. ఎంత బీద పొలాన్నైనా చక్కగా పంటపండే గట్టి స్థితిలోకి తీసుకొచ్చేవాడు. అందుకని ఆ గ్రామంలోని ప్రజలంతా సూరయ్య అసలు పేరును వదిలేసి కౌలుదారని పిలుస్తుండేవారు. అది అతనికి సార్థక నామమైంది.

అందుచేత ఇకనుండి మనం గూడా సూరయ్య అనే పేరును వదిలేసి కౌలుదారు అనే పేరునే వాడుకుందాం. అలా అంటేనే ప్రజలకు అసలు కథ అర్థమౌతుంది.

## 3

కథ ప్రారంభంలో కౌలుదారు నిలబడింది కౌలుకు తీసుకున్న చేనుదగ్గరనే. అందులో వున్న పైరును జూసి అతను ఎన్నో బంగారు కలలు కన్నాడు. భూస్వామికి ఇవ్వగా ధాన్యం మిగులుతాయి. గడ్డి గొడ్లకు సరిపోయినా కొంతభూమిలో మినుము - పెసరా జల్లితే ఆ విధంగా కూడా కొంత ఆదాయం వస్తుంది.

ఎట్లాగో కష్టపడి కొంత ధనాన్ని నిల్వ చేయకపోతే లాభం లేదు. పిల్లలు పెళ్లి కొస్తున్నారు. ఈ రోజుల్లో ఆడపిల్లల పెళ్లిచేయడమంటే సామాన్యం గాదు. కట్నాలు - కానుకలు ఖర్చులు చాలా వుంటాయి. కడాలని - పట్టాలని - గాజులని - గొలుసులని ఆడపిల్లలు ఇప్పటినుండి అడుగుతూనే వున్నారు. ధనవంతుల పిల్లల్లాగ నగలు పెట్టలేకపోయినా, వారు చేసినంత ఆడంబరంగా పెళ్లిళ్లు చేయలేకపోయినా సామాన్యంగానైనా చేయాలి. కొంత ఖర్చు తప్పదు. కష్టపడి పనిజేస్తున్నందుకు భూమాత కటాక్షించి పంట బాగా ఇస్తే ఇలాంటి సమస్యలన్నింటినీ మెల్లిదిగా పరిష్కరించుకోవచ్చును.

దారిపొడుగునా ఇలాగే ఎన్నో ఆలోచనలు చేసుకొంటూ, భవిష్యత్తును గురించి ఎంతో ఆశ బెట్టుకొని ఇంటికి చేరుకున్నాడు కౌలుదారు.

అతను ఇంటికి వచ్చినా తిని కూర్చునే రకంగాదు. కాళ్లూ చేతులూ కడుక్కొని గ్లాసెడు మంచినీళ్లు త్రాగి గొడ్ల దొడ్లోకి వెళ్లాడు.

వున్న చిన్న నౌఖరు పను లెలాచేస్తున్నాడో చూసి చేయవలసిన పనుల్ని జెప్పి పాడిగేదను ఫ్రొడదీసి కుడితికి తోలుక వచ్చాడు. గేదె కుడితి త్రాగుతూ ఉండేదగ్గర కూర్చొని తొట్టిలో అడుగున పేరుక పోయిన చిట్టును కలియ త్రిప్పుతున్నాడు.

కుడితినీళ్లల్లో కూచేతివరకు ముంచి చిట్టును కలత్రిప్పుతూన్న భర్తను జూసి, ఈపనిగూడా వీరే చేయకపోతే పాలేరు కుత్రిజ్ఞే పంపించగూడదా ? అని భార్య అడిగేసరికి ——

ఆ పాలేరు కుడితి పెట్టితే గేదె త్రాగినట్లే వుంటుంది పాలిచ్చినట్లే వుంటుంది పిల్లలూ - మనము త్రాగినట్లే వుంటుంది. మనం కష్టపడి మేపితేనే అవి గూడాపాలు బాగా ఇస్తాయని సమాధానం జెప్పి గేదె కుడితి త్రాగటం పూర్తికాగానే చావిట్లోకి తోలు కెళ్లిపోయాడు. కట్టేసి వీపు నిమురుతూ నిలబడి వున్నాడు.

ఇంతలోనే ప్రకాశరావుగారి నౌఖరు వచ్చి మాహుకారుగారు మిమ్మల్ని తొందరగా ఇంటికి రమ్మనమన్నారని పిలిచే సరికి ——

గేదెను పాలుపితికి వస్తానులే పదమని చెప్పాడు కౌలుదారు.

పాలచెంబు తెప్పించి పాలు పితకటం పూర్తి అయినతరువాత నౌఖర్ని పిలిచి ఎద్దుల్ని ఎక్కడ కట్టేయాలో ? పాడి గేదె నెక్కడ కట్టేయాలో ? అవుదూడల నెక్కడ కట్టేయాలో ? అన్నిటిని వివరంగా చెప్పి వాటికి చక్కగా మేత వేయమని గూడా చెప్పి ఇంట్లోకి వెళ్లిపోయాడు.

## 4

ఈజీచైర్‌లో కాలు మీద కాలేసుక కూర్చొని రేడియో పాడుతూన్న సినిమా రికార్డులపాటల్ని శ్రద్ధగా వింటూ కాలు మీద ఏకతాళం వాయించుకొంటూన్న ప్రకాశరావు గుమ్మంవరకు వచ్చి నిలబడిన కౌలుదారును చూడగానే గభాలున లేచి లోనికి రమ్మని ఆప్యాయంగా ఆహ్వానించాడు. కౌలుదారు లోనికి వెళ్ళగానే ప్రక్కనున్న కుర్చీలో కూర్చోమని జెప్పి, పాడుతూన్న రేడియో గొంతుకను నొక్కిపెట్టి, మెల్లిదిగా సంభాషణ ప్రారంభించాడు.

ఆ బ్బ బ్బ

కాంగ్రెసు గవర్నమెంటు ప్రజల ప్రాణాలు తీసేస్తూందండీ. ఇంత చెడ్డ ప్రభుత్వము ఇంతవరుకుం ఎప్పుడూ ఏ దేశాన్ని పరిపాలించడం చూడలేదు సరేగదా ! వినను గూడా వినలేదండీ. అధికారంలోకి వచ్చేవరకు అది చేస్తాం ఇది చేస్తామని ప్రజలకెన్నో వాగ్దానాలు జేశారు. తీరా అధికారంలోకి వచ్చినతరువాత పరిస్థితులు జూస్తే ప్రజల జీవితాలకే చెప్పరాని ముప్పు గలుగుతోంది. "తేలుకు పెత్తనం ఇస్తే - వళ్లంతా తెగకుట్టి" నట్లుంది.

ప్రకాశరావు ఈ మాటల్ని ఎందుకంటున్నాడో ! కౌలుదారునకేమీ అర్థంగాలేదు. ప్రకాశరావు కమ్యూనిష్టా ? కాదు.


# బిడ్డల అజీర్ణమా?

**GRIPE LIX** త్రాగితే లో వారి కడుపునొప్పి, వాంతి, భేదులు, ఉబ్బరము, జ్వరము, దగ్గు, కొరుపులు మొదలగు వాని నెల్ల హరించి వారికి హాయి, మీకు ఆనందము గూర్చును.



ఏమరకండి ఈదివా

గ్రైపెలిక్స్

మృతము, బిడ్డల ఆరోగ్యము కాపాడును బలవంతుల గావించుటలో శ్రేష్ఠమైనది

*Mfrs* Synthetic Medical Produc
Madras 10 — Ongole
*Stockists* Standard Drug & Chemical
131, Nainiappa Naik St , Madr

యున్న కమ్యూనిస్టు పట్టించడానికి - కొట్టించడానికి చేతనైనన్ని ప్రయత్నాలు చేసియున్నాడు ఒకటి రెండుసార్లు అందుకు తనను కూడా పూనుకోమని చెప్పియున్నాడు కూడాను

పోనీ కాంగ్రెసుకు వ్యతిరేకంగా పని చేస్తూన్న ఇతర సంస్థల్లో ఐక్యం వుందా? అదీ కనుపించదు అయితే ఈ రోజున ప్రకాశరావు తన దగ్గర కాంగ్రెసును ఎందుకు తిడుతున్నట్లు?

కౌలుదారు చిక్కు సమస్యను గురించి ఆలోచించుకుంటూనే వున్నాడు ప్రకాశరావు కాంగ్రెసు వ్యతిరేకధోరణిలో చెబుతూనే వున్నాడు

ప్రజలకు తినేందుకు తిండి లేదు కట్టుకునేందుకు బట్టల్లేవు చేసుకునేందుకు పనుల్లేవు విద్య - ఆరోగ్యాల సౌకర్యాలు అసలే శూన్యము రైతుల పరిస్థితి చెప్పనవసరమే లేదు "నానాటికి తీసికట్టు - నాగంభట్టు" అన్నట్లు రైతు రోజురోజుకీ అధోగతిలోకి దిగజారిపోతూన్నాడు అధికోత్పత్తి చేయండని గాలికబుర్లు చెప్పడమే గాని రైతుకు కావలసిన ఎరువులు - విత్తనాలు - వ్యవసాయపనిముట్లు సప్లయి జేయటం లేనేలేదు

ప్రకాశరావు ఇదంతా ఎందుకు చెబుతూన్నాడో! అర్థం జేసుకోలేక తికమక పడుతూన్న కౌలుదారుని జూసి——

కాంగ్రెసుగవర్నమెంటు ఇప్పుడు నూతనంగా వ్యవసాయబిల్లు అంటూ ఒక బిల్లును తయారుజేయబోతోంది అందులో కౌలుదార్లకు - రైతులకు మధ్య లేనిపోని తగాదాలు వచ్చే అంశాల నెన్నిటినో ఇరికించి వేస్తుంది ఇదివరకటిలాగ ఇకముందు భూములు కౌలు కివ్వటం చాలా కష్టం

ప్రకాశరావు ధోరణి కౌలుదారున కిప్పుడు కొద్దిగా అర్థమైంది అయినా సొంతం ఆయన నోటితోనే చెప్పించాలని యితే ఇప్పుడు మీ రనే దేమిటని ప్రశ్నించాడు

ఏమీ లేదు ఇప్పుడు తయారు చేయబోయే చట్టంవలన మీకూ మాకూ మధ్య చాలా తగాదాలు వస్తాయి అందుచేత పరిస్థితులు బాగున్నప్పుడే వ్యవహారాన్ని పరిష్కరించుకుందామని అనుకున్నాను

మీరు నాపొలాన్ని నాకు స్వాధీనం జేసి నండి దుక్కి దున్నినందులకు - నాట్లు వేసినందులకు అయిన ఖర్చు తీసుకోండి

కౌలుదారు నెత్తిన పిడుగుబడినట్లయింది భూమిలో వచ్చే పంటనుగురించే అత లివరకు ఎన్నో ఊహాసౌధాలు కట్టుకున్నాడు అవన్నీ ఇప్పుడు గాలిమేడల్లా కూలిపోయాయి తనయందు విశ్వాసముంచి ఈ సంవత్సరానికి ఊరుకోమని పంటలు పూర్తికాగానే పొలాన్ని స్వాధీనం జేసి వేస్తానని కౌలుదారు బ్రతిమలాడుకున్నాడు

ప్రకాశరావు ధోరణి మారింది మాటలు కోపంగా వినవస్తూన్నాయ్ అలా వీల్లేదు తప్పకుండగా రేపు నీవు పొలంనుండి పైదొలగాలి

కౌలుదారునకేమీ అర్థంగాలేదు ప్రకాశరావును ఎదురించడానికి తగిన అంగబలంగాని, అర్థబలంగాని అతనిదగ్గర లేదు పోనీ వ్యవహారరూపంలో ఏదైనా ప్రయత్నం చేద్దామంటే అందుకు తగిన కాగితాలు గూడా లేవు ఏదో నమ్మకంగా నోటిమాటలతో కౌలు మాట్లాడుకున్నారు అంతే - తను పొలంలో పనిజేస్తూన్నాడు

కథ అడ్డం తిరిగింది ఇప్పుడేమి చేయాలి? ఆలోచించి కౌలుదా రొక మార్గం సూచించాడు వ్యవసాయానికి చేయవలసిన పనులన్నీ పూర్తి అయ్యాయి ఇక పంట చేతికి రావడమే గనుక పూర్వోళ్ళవాళ్ళందరూ మన పొలం ఎ 1 కి 25 బస్తాలు పండుతుందంటున్నారు ఇంక రెండో పైరుమాట వరిగడ్డి విషయం అలాగే వుంది అయినా నాకు ఎ 1 కి రు 300 లు ఇవ్వండి పొలాన్ని అలాగే ఈనాడే మీకు స్వాధీనం జేస్తానని కౌలుదారు తన అభిప్రాయం తెలియజేసేసరికి——

ప్రకాశరావు మండిపడ్డాడు తోక త్రొక్కిన త్రాచులా బుసలు కొట్టుచూ తల వూపాడు

అదెప్పుడూ సాధ్యంగాదు ఎకరం భూమి దున్నటానికి ఎనిమిది రూపాయలు నారుకు నాల్గు రూపాయలు ఊడ్పు కూలీలకు అయిదురూపాయలు మగకూలీలకు మూడురూపాయలు బాగుజేసినందులకు-బలం జేసినందులకు పదిరూపాయలు మొత్తం ముప్పై రూపాయలకంటే ఎక్కువ ఏ పరిస్థితుల్లోనూ ఇవ్వనని చెప్పాడు ప్రకాశరావు

ఎక్కడ మూడువందలు మరెక్కడ ముప్పై ఇద్దరిమధ్య చాలా తేడావుంది ఇది పరిష్కారానికి సాధ్యంగాలేదు మాటకుమాట పెరిగింది నీ వంత అంటే నీ వంతని వాదోపవాదం జరిగింది తగాదా ముదిరేపరిస్థితి వచ్చేసరికి ఎవ్వరి దారిని వారు వెళ్లిపోయారు

## 5

గ్రామంలోనున్న ఇద్దరు ధనికరైతులలో ప్రకాశరావు ఒకడు దాదాపు అతనికి వందయకరాలభూమి వుంది భూమిఅంతటనీ సొంతంగా వ్యవసాయంజేస్తే పాలేళ్లకు - కూలోళ్లకు - పశువులకు ఖర్చు ఎక్కువ అవుతాయని కొంత భూమిని కౌలుకిస్తూంటాడు. ఆర్థికలెక్కల ప్రకారం ఇది ధనికరైతులకు లాభదాయకమైన మార్గమని ప్రకాశరావు విశ్వాసము ఇది వాస్తవం గూడాను

ఈ ఉద్దేశ్యంతోనే అతను తూర్పు భూమి ఆరెకరాలు కౌలుదారునకు కౌలుకిచ్చాడు కౌలుదారు భూమిని బాగా మరమ్మతు చేస్తాడనే ఉద్దేశ్యంతో నాలుగేళ్లపాటు చేసుకోమని చెప్పియున్నాడు ఇంగు కవుసరమైన కాగితాలుమాత్రం వ్రాసుకోలేదు మాటనమ్మకంతో కౌలుదారు మెరక పల్లం మరమ్మతుపనులు చాలావరకు పూర్తిజేశాడు బలానికి పెంట పోసు గూడా తోలాడు అందుకనే ఆ పొలం చుట్టుప్రక్కలనున్న పొలాలన్నిటికంటే బాగున్నది

పైరు బాగుండటం ప్రకాశరావునకు కన్నుకుట్టింది "అగ్గికి వాయువుతోడైనట్లు" చట్టం వస్తుందనే వంక అతనికి సాయపడింది

కౌలుదారు వెళ్లిపోగానే ప్రకాశరావు తన అనుచర బృందమునంతటినీ పిలిపించుకొని మంతనాలు జరిపాడు ఈనాడు దేశంలోవున్న రాజకీయ - ఆర్థిక-సాంఘిక పరిస్థితుల్నిబట్టి న్యాయమున్నా లేకపోయినా! చాలామంది ధనికుల వైపున మాట్లాడడానికే సిద్ధమౌతారు సత్యంకొరకు ధర్మంకొరకు ఒకరిద్దరు నిలబడినా ప్రయోజనం వుండదు


**బహుమతి రు. 500**

(గవర్నమెంటు రిజిష్టర్డు)

**తెల్ల వెంట్రుకలను పోగొట్టును**

రంగులనుచూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా సువాసనగల మహా మోహిని హేర్ ఆయిల్ అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును ఉన్మాదము తలనొప్పి" వగైరా జబ్బులురానీయదు జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ 2-8-0 3 సీసాలు రూ 6-8-0 సగము నెరిసివుంటే ఒకసీసా రూ 3 8-0 3 సీసాలు రూ 9/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రూ 5/- 3 సీసాలు రూ 12/- ఇది పని చేయదని నిరూపించిన రూ 500/-

INDRA LABORATORIES

No 795/3 P O Begusar ai(Monghyr

ఈ విషయంలో అంతే జరిగింది. ఈ వార్త తెలియగానే తమకు తాముగా చాలా మంది ప్రకాశరావు ఇంటికి వచ్చారు. వచ్చినవారంతా కౌలుదారును దూషించుతూ మాట్లాడారు. పిలిచి తన్నుదామని ఒకరంటే! ఇంటికెళ్ళి తన్నుదామని మరొకరన్నారు. రేపు చూద్దాములే వాడి వ్యవహారమని ఒకరంటే! కాదు ఇప్పుడే చూడాలని మరొకరన్నారు.

మొత్తంమీద చివరికంతా ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉద్రేకపడేవారికి ఉత్తమిస్తే "గోళ్ళతో గిల్లే వ్యవహారాన్ని — గొడ్డళ్ళవరకు తీసుకవస్తార"నే సంగతి ప్రకాశరావుకు తెలుసు.

అందుచేత మెల్లిదిగా అందర్నీ శాంతపరచి రేపు చేయవలసిన కార్యక్రమాన్ని గురించి పథకం తయారు చేయించాడు.

ఆ పథకం ప్రకారం ప్రొద్దున్నే ఏడు గంటలయ్యే సరికి కూలీలు పొలంలోకి కలుపుతీయడానికి వెళ్లాలి. ఆ కూలీల దగ్గరనే ప్రకాశరావు నిలబడి వుండాలి. ఆ సమయంలో ఫోటో తీయించాలి. ఎవ్వరైనా అడ్డంవస్తే అప్పటిపరిస్థితుల్ని బట్టి అప్పుడు వ్యవహరించవచ్చును. పథకం తయారైంది. ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోయారు.

## 6

కౌలుదారు ఆ రాత్రి అన్నం తిననే లేదు. జరిగిన సంగతి అంతా విన్న భార్య కళ్ళనీళ్లు పెట్టింది. పాపం కాంగ్రెసు పరిపాలన రావటంవల్ల బీదప్రజలకు అన్నీ కష్టాలే. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు పెద్దలెన్నో వాగ్దానాలు చేశారు. జమీందారు విధ్వంసం చేస్తామని, ఈనాములు రద్దు చేస్తామని, దున్నేవానికే భూమిపై హక్కు నిస్తామని, పేదరైతులకు శిస్తు లేకుండా చేస్తామని ఎన్నో చెప్పారు. వీటిల్లో ఏదీ జరుగలేదు.

పైగా అన్ని జీవితావసరవస్తువుల ధరలు అందరానికి పెరిగిపోవటంతో పడరాని పాట్లు పడవలసివస్తోంది. బెల్లం — చింతపండు — కారం — నూనె అన్నీ రెట్టకు రెట్టుగా ధరలు పెరిగిపోయాయి. బట్టలమాట చెప్పనవసరమే లేదు. చిన్నపిల్లకు జత పరికిణీలు కట్టించాలంటే గుడ్లెట్టి కొస్తోంది.

"వున్నవాడూ వున్నవాడికే పెట్టాడు లేనివాడూ వున్నవాడికే పెట్టాడు" అన్నట్లు కాంగ్రెసు గవర్నమెంటు వచ్చి వ్యాపారస్తులకు — ధనిక భూస్వాములకు అన్నివిధాలా లాభాలు చేకూర్చిపెడుతోంది. కాంగ్రెసుగవర్నమెంటును — దొంగవ్యాపారుల్ని — ధనిక భూస్వాముల్ని — ముఖ్యంగా ప్రకాశరావులాంటి వాళ్లను ఎన్ని తిట్లాలో అన్నీ తిట్టుకొంటూనే నిదురబోయింది.

కౌలుదారునకు నిదుర పట్టనే లేదు. కౌలు పొలం లేకపోతే వున్న గొడ్లనన్నిటిని ఎలా మేపాలి? చట్టాలు ఈవిధంగా వుంటే ఇంక ఇతరులు మాత్రం కౌలు కెలా ఇస్తారు? ఇస్తే మాత్రం చట్టం ప్రకారం ఎందుకిస్తారు? ఇందులో మళ్లీ దొంగమార్కెట్టు జరుగదా? అయితే యీ చట్టంవల్ల ప్రయోజనమేమిటి? దారి తెన్నూ ఏమీ కనిపించటం లేదు.

పోనీ ప్రొద్దున్నే ప్రకాశరావు దగ్గరకు వెళ్లి మళ్ళీ బతిమాలుకుంటేనో యీ సంవత్సరానికి వుంచుకుంటాడేమో? చేతులూ — కాళ్ళూ పట్టుకొని బతిమలాడితే పని జరుగుతుందేమో? ఇంకెవ్వరితోనైనా చెప్పించితే ఎలా వుంటుందో? ఏదో విధంగా ఆ పొలాన్ని ఈ సంవత్సరానికి తనే చేయాలని, అందుకుగాను ప్రకాశరావుచుట్టూ ఒకటి రెండుసార్లు తిరగాలని కౌలుదారు నిశ్చయించుకున్నాడు. రాత్రి పూట ఎప్పుడైనా కాసేపు కాస్త కునుకు పట్టినా! అతనికి అవే కలలు. ఆ ఇంట్లో ఆ రాత్రి మామూలుగా నిదురబోయింది అర్థం పర్థం ఎరుగని చిన్నపిల్లలు మాత్రమే.

## 7

తెల్లవారింది. వూరంతా అట్టుడికి నట్టుడికిపోతోంది. ఏ మూల విన్నా ఇవే మాటలు. ఎక్కడ నలుగురు కూర్చున్నా ఇవే సంభాషణలు. ప్రకాశరావు దౌర్జన్యంగా కౌలుదారుని భూమినుండి తొలగించివేసి తనే కలుపుదీయించుకుంటూన్నాడు. ప్రతి ఒక్కరూ దీన్ని గురించే మాట్లాడుకుంటున్నారు.

ప్రకాశరావుచేసే ప్రయత్నాల్లో రాజీకి ఎక్కడా అవకాశాల్లేవు సరిగదా! అసలు సంభాషించడానికి కూడా వీల్లేకుండగా వుంది.

దీన్ని చాలామంది అసహ్యించుకొంటున్నారు. ప్రకాశరావుదే పూర్తిగా తప్పని తమ తమ మనస్సుల్లో తీర్పు చెప్పుకొంటూన్నారు. పైకి మాట్లాడలేరు. ప్రకాశరావు ఎదుటబడి తప్పని చెప్పలేరు.

ఇక ప్రకాశరావు మనుష్యులు మాత్రము అన్నిటికీ తయారౌతున్నారు. చేలోకి వెళ్లడానికి సిద్ధమై ఫోటో తీసేవానికొరకు ఎదురుచూస్తున్నారు. ఇంతలోకే అతను కూడా వచ్చాడు. అందరూ చేలోకి వెళ్లడానికి బయలుదేరారు. ఎటుబోయి ఎటు వస్తుందో! ఎందుకైనా మంచిదనే ఉద్దేశ్యంతో కట్టుకొని పోలీస్టేషను చేశారు. వట్టి రిపోర్టు పంపించటం మంచిదిగాదనే ఉద్దేశ్యంతో నాల్గు కోళ్లు రెండు వీశెల వెన్నపూస వగైరా పంపించారు కూడాను.

కౌలుదారు పని ఇరకాటంలో పడింది. ఏమి చేయాలో అర్థం గావటం లేదు. ఎవ్వరూ తగిన సలహా చెప్పలేకపోతున్నారు.

ప్రకాశరావు చేస్తున్న దుర్మార్గాన్ని ప్రతిఘటించడానికి తగిన శక్తి తన కెక్కడా కనుపించటంలేదు. ఆర్థికబలమూ లేదు. అంగబలమూ లేదు. అవి రెండూ వుంటే యీ వ్యవహారము ఇంతవరకూ రానూ రాదు. ప్రభుత్వ సహాయం మనుకుందామంటే! ఆ సిబ్బంది అంతా ముందే కానుకలకు కట్టుబడిపోయింది.

చివరికెవ్వరో సలహా చెప్పారు. ఫోటో తీయకుండగా వుండేట్లు చూసి తరువాత వ్యవహారం సాగించుదామని —

ఇదిమాత్రం ఎలా సాధ్యమౌతుంది. ఆలోచించగా, ఆలోచించగా అతనికి మార్గం కనుపించింది. మహాత్మా గాంధీ నడచిన బాటనే తనూ నడవా లనుకున్నాడు. ఆయన చెప్పినదాన్ని ఆచరణలో పెట్ట లనుకున్నాడు. "ఆర్థబలం — అంగబలం

రు 1000 బహుమానం
లెప్పర్ క్యూర్
(రిజిష్టర్డు)
కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు
గ్యారంటీ చికిత్స.
అన్ని భాషలలోను కేటలాగు ఉచితం
లక్ష్మి అండ్ కో
(రిజిష్టర్డు)
H O వాల్తేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే మదరాసు,
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.